


ఇంట్లోకి అడుగుపెట్టి, పెట్టగానే కుర్చీలో కూలబడి "అబ్బా!" అంటూ నీరసంగా నిట్టూర్చాడు సూర్యం.

అతని మొహమంతా చెమటతో తడిసివుంది.

సూర్యం యింట్లోకి అడుగుపెట్టగానే, తుపాకి గుండు శబ్దంవిన్న చెట్టు మీద పక్షుల్లాగా — తల్లీ భార్య చెరొక వైపు దూసుకు పోయారు.

తల్లీ, భార్య వైఖరికి నవ్వాలో యేడవాలో అర్థంకాక చివరకు చిరుహాసంతో "అనూ!" అంటూ ఆప్యాయంగా భార్యను పిలిచాడు సూర్యం.

బుంగ మూతి పెట్టి, బెల్లం కొట్టిన రాయిలా, వచ్చి నిలబడింది అనసూయ.

"రాణి గారికి ఈ నిర్భాగ్యుడి మీద యింత కోపమెందుకో!" డ్రామాలో లవ్ సీన్‌లో డైలాగులు చెప్పినట్టు అన్నాడు సూర్యం. అనసూయ కోపమంతా ఒక్కసారి చల్లారిపోయింది.

"రాజుగారు మంచి నటులు కూడా!" అంది చురక అంటిస్తున్న ధోరణిలో.

"కోపం వచ్చిందా?" ముసి ముసిగా నవ్వుతూ అన్నాడు.

"కాదు, మీరు చేస్తున్న పనులకు".

"అంత కాని పనులేంచేశానో?"

"అవును పాపం తమకు తెలియదు. అయినా ఈ వివాదాలెందుకులేండీ, ఎంతైనా మగమహారాజులు ఏంచేసినా చెల్లుతుంది".

"ఏమిటి నిష్ఠూరం!"

"సరేలేండి, అసలు విషయమేమిటో చెప్పండి".

"నాకు తిండి తిప్పలేంలేవా!"

"పెళ్లాం ఉండేది భర్తకు తిండి తిప్పలు చూడ్డానికి ఇంట్లో చాకిరి చేయడానికి, ఇంకా ఏమైనా అవసరాలుంటే...."

"అనూ. ఏవిటా మాటలు ఇదానన్ను అర్థంచేసుకుంది!" అన్నాడు బాధగా. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా కాళ్లు చేతులు కడుక్కోటానికి బాత్ రూంలోకి దూరాడు.

తొందరపడి భర్తను మాటలతో బాధించానేమోనని అనసూయ బాధతో విలవిలాడిపోయి—

"దేవుడిలాంటి మనిషి యిలా ఎందుకు మారిపోయారు, తన దురదృష్టంకాకపోతే — ఆనాడు తనే కాణీ కట్నం కూడా తీసుకోకుండా నన్ను పెళ్లిచేసుకోకుండా వుంటే ఈ జన్మలో నాకు పెళ్లయ్యేదా? నాపాలిటి దైవం అనుకున్న వ్యక్తి — రాను రాను దయ్యంగా ఎందుకు మారుతున్నాడు!" అంటూ తనలో గొణుక్కుంది, అర్థంకాని ఆవేదన ఆరాటంతో నిలువెల్లా కంపించిపోయింది. అనసూయ కళ్లు చెమ్మగిల్లాయి.

"అమ్మా అనసూయ" అనే అత్తయ్య పిలుపు విని కళ్లొత్తుకొని లోనికి హడావిడిగా పోయింది.

ఇంతలో బట్టలు మార్చుకొని, డైనింగ్ టేబులు ముందు కూచున్నాడు సూర్యం.

"ఏమండీ! ఏమండీ!" అంటూ ఆత్రుతగా అరిచింది లోపలి నుండి అనసూయ.

"ఏమైంది అనూ?" లోపలికి పరిగెత్తాడు సూర్యం.

అప్పటికే సూర్యం తల్లి శారదాంబ గుండె నొప్పితో తల్లడిల్లి పోతూవుంది. తల్లి పరిస్థితి చూసిన సూర్యం హృదయం కరిగిపోయింది. గబగబా వెళ్లి ట్యాబ్‌లెట్ తీసి, తల్లి నోట్లో వేసి, మంచి నీళ్ళు తాగించి మంచం మీద పడుకోబెట్టాడు.

"అమ్మా! నువ్వసలే జబ్బు మనిషివిగదా — ఇంకా ఎందుకు మేలుకున్నట్టు! పెందలాడే భోంచేసి పడుకోవద్దా!" అన్నాడు సూర్యం తల్లి మంచం పక్కనే కూచోని, ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకొని బాధగా.

కొడుకు చేతుల్లోంచి, చెయ్యిని లాగేసుకొని, అసహ్యంగా ఒకసారిచూసి, మొహం తిప్పేసుకుంది — సూర్యం తల్లి శారదాంబ, ఆమె చూపులు, సూర్యం హృదయంలో సూదుల్లా గుచ్చుకున్నాయి అవమానంగా ఫీలవుతూ, తల్లి గదిలోంచి బయటపడి డైనింగ్ టేబులు దగ్గర కూచున్నాడు సూర్యం.

"ఈ అనర్థాలకంతా కారణం మీరే" అంది అనసూయ ఉక్రోషగా.

"నేనా!" అన్నాడు సూర్యం దెబ్బతిన్నవాడిలా.

"ముమ్మాటికి మీరే, తల్లి మీద గౌరవంగానీ, భార్య మీద అభిమానంగానీ మీ కెప్పుడైనా కలిగాయా? ఎప్పుడూ మీ స్వార్థం మీ సుఖం తప్పితే — మా విషయాలు మీకెప్పుడైనా పట్టాయా?" అనసూయ ఆవేశంగా అభిమానంగా అరిచింది.

అసలీమధ్య ఈ లాంటి సంఘటనలు, వాదులాటలు కీచులాటలు సర్వసాధారణమై పోయాయి. సూర్యానికి అర్థరాత్రికి ఇంటికిరావడం అలవాటయిపోయింది.

"రోజూ ఇలా లేటుగా ఇంటి కెందుకొస్తారు!" అని అనసూయ నిలదీసి అడిగితే ఏవేవో కట్టు కథలు చెప్పి ఆమెను నమ్మించాలని వ్యర్థ ప్రయత్నం చేసేవాడు సూర్యం.

"మిమ్మల్ని నేను సినిమాలకు షికార్లకు తీసుకుపొమ్మనిగానీ ఖరీదైన బట్టలు తీమనిగానీ పంచభక్ష పరమాన్నం పెట్టమని మిమ్మల్ని కోరడం లేదు. కేవలం మిమ్మల్ని వేళపట్టుకు యింటికి చేరమని మాత్రమే కోరుతున్నాను. పైగా మీ తల్లి జబ్బు మనిషి ఆమెకు వైద్యం చేయించేస్తోమతు మనకెలాగూలేదు కనీసం ఆమె దగ్గర చేరి మాట మంచితోనైనా సంతోషపెట్టమంటున్నాను." అని అనసూయ ఎన్నోసార్లు ప్రాధేయపడింది పాదాలు పట్టుకుంది, కానీ ప్రయోజనం లేకపోయింది.

"ఏం వెంకన్నా మా సూర్యం ఎవరితో ఎక్కువగా తిరుగుతుంటాడు!" అని ఒకరోజు సూర్యం తల్లి శారదాంబ — రోజు మధ్యాహ్నం సూర్యానికి అన్నం తీసుకుపోయే వెంకన్నను మాటల మీద అడిగింది.

"అందరితో సూర్యం బాబుగోరు సరదా కబుర్లాడుతూ తిరుతుంటారు అమ్మగోరు". జవాబిచ్చాడువెంకన్న తలగోక్కుంటూ, తన బుర్ర కూడా బలేపని చేస్తున్నట్టు మురిసిపోతూ.

"అమ్మాయిలతో కూడానా!" ఠక్కుమని అడిగింది.

"ఆ మాట కొత్తె, బాబుగోరు చుట్టూ ఆపీసులో

**అత్తాకోడళ్ళు మనసుల్ని గట్టి చేసుకుని వేదాంత ధోరణిలో ఆలోచించడం అలవాటు చేసుకున్నారు. సూర్యంతో వేగిపోయి ఆరోజు రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఉరుములు మెరుపులు వాతావరణాన్ని బీభత్సం చేశాయి.**



ఉండేది అమ్మాయిలే అమ్మగారు." అన్నాడు వెంకన్న సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ.

"అయినా వీడికేం పాడు బుద్ధి రంభలాంటి పెళ్ళాన్ని యింట్లో పెట్టుకొని" అని మనసులో కొడుకుని తిట్టుకొని "అలాగ" అంది శారదాంబ, వెంకన్న చేతికి టిఫిన్ కారియర్ అందిస్తూ. కానీ ఆమె మనసు వాయుగుండం ఏర్పడ్డ సముద్రంలాగుంది.

"సూర్యం తండ్రిలేని బిడ్డయినా, ఏనాడు నేను గీసిన గీత దాటి ఎరుగడు, ఇల్లు ఆఫీసు తప్పితే వేరే స్థలాలు వాడికి తెలియవు. పెళ్లయిన తర్వాత మరీ ఈ మధ్య బాగా బరితెగించి తిరుగుతున్నాడు; ఛీ! ఛీ! బాగా చెడిపోయాడు. అయినా ఆ మాత్రం మొగుణ్ణి అదుపులో పెట్టుకోలేని దానివి పెళ్లెందుకు చేసుకున్నావు!" అని కోడలి మీద విరుచుకుపడింది శారదాంబ. అనసూయకు దుఃఖం ముంచుకొచ్చింది; కన్నీళ్లు తెంచుకొచ్చాయి.

"నన్నేం చేయమంటారు అత్తయ్య" అంటూ భోరున ఏడ్చింది అనసూయ, కోడలి కన్నీళ్లలో కరిగిపోయింది శారదాంబ.

"ఏడవకే పిచ్చి మొహమా, నువ్వు పట్టేదానివి కూడా కాదు. కానీ ఆ వెధవను ఈ రోజు వాడి అంతుతేలుస్తాను".

అంది కోడలి శిరోజాలను ఆదరంగా నిమురుతూ, ఓదార్చింది. ఆరోజు కొడుకు యింటికొచ్చేవరకు మేల్కొని — రాగానే ఎదురెళ్లి నిలవేసింది శారదాంబ.

"ఏరా ఇల్లు ఈ వేళప్పుడు గుర్తుకొచ్చిందా! ఈ రాత్రి కూడా అక్కడే ఉండి ఉదయాన్నే రాకపోయావా? కోడలి పిల్లని అమాయకురాల్ని చేసి యిలా ఎన్ని రోజులాడిస్తావురా! అది వట్టిది కూడా కాదు దాని ఉసురు నీకు తగులుతుందిరా" ఉగ్రరూపందాల్చి ఉద్రేకంగా అరిచింది.

సూర్యం బిత్తరపోయి బిక్కు బిక్కుమంటూ దిక్కులు చూస్తూ నిలబడ్డాడు.

"ఎందుకరుస్తావమ్మా అసలే నీ ఆరోగ్యం మంచిది కాదు" అని మాత్రం ధైర్యంచేసి అనగలిగాడు.

"ఛీ! వీడికి ఎన్నిచెప్పినా లాభంలేదు. వీడికంటే ఆగోడే నయం." అంటూ విసుగ్గా గొణుక్కుంటూ తన గదిలో కెళ్లింది శారదాంబ. పాపం సూర్యం దయ నీయమైన స్థితికి అనసూయకు జాలేసింది కాబోలు వెంటనే వెళ్లి భోజనం వడ్డించింది.

"క్షమించు అనూ, నిన్ను బాధపెడుతున్నాని తెలుసు — కానీ తప్పడంలేదు. అయినా..." సూర్యం కంఠం రుద్ధమైంది, ఇహ మాటలు పెకలలేదు.

"ఇహ మీ నటనలు కట్టిపెట్టండి " అన్నట్టు భర్త కళ్లల్లోకి చిరుగ్గా చూసింది.

రోజులు రోడ్డురోలర్‌లాగా దొర్లిపోతున్నాయి. సూర్యంలో మాత్రం ఏ మాత్రం మార్పు అత్తకోడళ్లకు కనిపించడంలేదు. అనసూయకు నెలలు నిండుతున్నాయి. కడుపులో పెరుగుతున్న బిడ్డకోసమే బతుకుతున్నట్టు భావిస్తూవుంది.

శారదాంబకు, కోడలికి సీమంతం చేయాలనే కోరిక దృఢంగా పట్టుకుంది. తన దృష్టిలో కోడలైనా కూతురైనా అంతా అనసూయే. వచ్చే కాన్పువరకు తను జీవిస్తుందో లేదోననే బెంగ కొంత లోపల లేకపోలేదు.

"ఓరే సూర్యం అమ్మాయికి సీమంతం చేయాలని వుందిరా. మొదటి కాన్పు కనుక, నలుగుర్నీ పిలిచి ఘనంగా చేద్దాంరా కావల్సిన వస్తులు రాసిస్తా, పట్టారా " అంది ఎంతో ఉత్సాహంగా ఉబలాటంగా.

"అమ్మా! నాకీ చాదస్తాల మీద నమ్మకంలేదు"

"అంత మాటనకురా, నా ఈ ఒక్క కోరిక తీర్చరా?"

"అనవసరమైన ఖర్చులకు డబ్బుతగలెయ్యడం నాకిష్టంలేదు. అన్నీ సవ్యంగా జరిగి నీకు మనవడో మనవరాలో పుడితే బారసాల బ్రహ్మాండంగా చేసి నలుగురికి భోజనం పెడుదువులే " అంటూ ఆమె జవాబు ఎదురు చూడకుండా అక్కడి నుండి తుర్రుమన్నాడు సూర్యం.

"ఈ వెధవకు ఇవన్నీ చెప్పడం నాదే బుద్ధి తక్కువ, వీడి కివన్నీ పట్టాయా!" కోపంతో ఊగిపోతూ తన గదిలోకెళ్లింది భర్త మాటలు విన్న అనసూయ మనసు చివుక్కుమంది. "శుభం అంటూ మొదటి బిడ్డ కలుగబోతున్నాడన్న సంతోషం కూడా లేదు — ఏం మనిషో ఏమో." అని మనసులో బాధపడింది.

ఈ మధ్య సూర్యం యింట్లో అవసరాల్ని అసలు పట్టించుకోవడంలేదు. ఎంతో అవసరమైతే తప్ప ఖర్చు చేయడంలేదు. వచ్చే జీతమంతా ఏంచేస్తున్నాడు! ఎవరికి పెడుతున్నాడు! అనే అనసూయ ఆలోచనలు ఆమెను మరింత కలవరపెట్టాయి.

సూర్యం తల్లి, అనసూయ కంటే మానసికంగా దిగజారిపోసాగింది. ఆమెకు మనశ్శాంతి కరువయింది.

ఒక రోజు కోడల్ని పిలిచి దగ్గర కూచోబెట్టుకుంది శారదాంబ.

"చూడమ్మా అనసూయ, పేరుకు బి.ఏ. దాకా చదువుకున్నా నువ్వు మాత్రం ఈ కాలపు పిల్లవుకావు. ఈ మగజాతిని గుడ్డిగా నమ్మి ఎవ్వరూ బాగుపడలేదు. వాళ్లు కేవలం గాలివాటు మనుషులు — అందుకే పిల్లా పీచుని కనిపెంచే బాధ్యత స్త్రీ మీదే వుంది. మగవాడు తన బాధ్యతల్ని కాలదన్నీ, దేశం మీద పడ్డా చెల్లుబాటవుతుంది. అదే ఆడది గడపదాటి, బాధ్యతల్ని బంధాల్ని తెంచుకోగలదా! అందుకే ఈ నాటి వ్యవస్థలో ఆడదాని బరువు బాధ్యతలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి" అంది ఎక్కడో శూన్యంలోకి చూస్తూ.

ఆమె కంఠంలో అవ్యక్తమైన ఆవేదన ఆరాటం తొణికిసలాడాయి.

"అంటే అత్తయ్యా!"

"ఆర్థిక అసమానతలే అన్ని అనర్థాలకు మూలం. మనకాళ్ల మీద మనం నిలబడగలిగేవరకు మన సమస్యకు పరిష్కారంలేదు. ఆడది ఆర్థికంగా మగవాడి మీద ఆధారపడి బతికే రోజులు ఏనాడోపోయాయి."

"అత్తయ్యా?"

"మీ మొగుడి వ్యవహార మేమిటో మనకింకాబోధపడడం లేదు. పైగా మనం ఎన్నివిధాల నచ్చచెప్పినా ఏ మాత్రం వాడిలో మార్పులేదు. మనమా పేదవాళ్లం, కనీసం తలదాచుకోవడానికి సొంత కొంపైనా లేదు. పోనీ మీ నాన్నగారైనా ఆస్థిపరులా అంటే అదీకాదు. ఇహనేనా — జబ్బు మనిషిని, ఈ గుండె జబ్బు నన్ను యేక్షణం తీసుకుపోతుందో చెప్పలేం. బాగు చేయించుకుందామా అంటే ఖరీదైన రోగం — మనలందర్నీ కట్ట కట్టి అమ్మినా ఆపరేషన్‌కు సరిపడే డబ్బురాదు" అంది శారదాంబ ఆవేదనతో తల్లడిల్లిపోతూ.

"మరి నా గతేమిటత్తయ్యా!" అంది అనసూయ అమాయకంగా అయోమయంగా.

అనసూయ నయనాలు కన్నీళ్ళతో నిండాయి. ఆ కన్నీళ్ళలో శారదాంబ హృదయం కరిగి పోయింది.

"ఎక్కడైనా చిన్న ఉద్యోగం సంపాదించుకోవడం కంటే గత్యంతరం లేదు. అదే నీకు పుట్టబోయే బిడ్డకు శ్రీరామరక్ష.

"నేను ఉద్యోగం చేయడం మీ అబ్బాయికి యే మాత్రం యిష్టం లేదు గదా!"

"అమ్మ పెట్టదు అడుక్కోనైనా తిననివ్వదు అన్నట్టు వాడితో ఏమిటి మనకు లెక్క — అయినా వాడికంత తేలిగ్గా తెలియనిస్తామా యేమిటి!"

"మరి నాకు ఉద్యోగమెవరిస్తారు!"

"మనం ఒక నిర్ణయానికొచ్చి, ప్రయత్నిస్తే ఏదో



ఉన్నాయా!


పుష్యాన్ పోస్ట్‌కి ఇంటర్‌వ్యూ

"ఈ ఉద్యోగంలో చేరే వారికి ఓర్పు, సహనం చాలా అవసరం. అవి నీకున్నాయా!" అడిగాడు ఆఫీసర్ భీమయ్యని.

"ఉన్నాయి సార్... నేను తెలుగు సినిమాలు ఎక్కువగా చూస్తా" అనాడు అభ్యర్థి భీమయ్య.

—బి.వి.ఎస్.బాబు (తెనాలి)

వొద్దు



ఒకటి దొరకక పోతుందా!'' అంది శారదాంబ ముసిముసిగా నవ్వుతూ, పెద్ద రిలీఫ్‌గా ఫీలవుతూ.

శారదాంబ ప్రయత్నం, ప్రయాస మీద ఒక మహిళామండలిలో అనసూయకు టీచర్ ఉద్యోగం దొరికింది. ఉదయం పదకొండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటలవరకే పని, నెలకు ఐదొందల రూపాయలు జీతం.

శారదాంబ తెలివి తేటలు అపారం, అమోఘం, చిన్న తనంలో భర్త మరణిస్తే — మగాడిలా నిలబడి, టీచర్‌గా పనిచేస్తూ, సూర్యాన్ని పెంచి పెద్ద చేసి, విద్యా బుద్ధులు చెప్పించి, ఉద్యోగ మిప్పించి, ఒక యింటి వాడిని చేసింది.

ఈ మధ్య, అత్త కోడళ్ళ మధ్య సన్నిహితం స్నేహం ద్విగుణీకృతమయ్యాయి. తల్లీ బిడ్డల అనుబంధాల్ని అప్యాయతల్ని అభిమానాల్ని అధిగమించాయి. చిన్ననాడే తల్లి ప్రేమను పోగొట్టుకున్న అనసూయ, అత్తయ్య దగ్గర మళ్ళీ పొందింది. అనసూయ ఉద్యోగం, అత్త కోడళ్ళకు కొత్త ఊపిరి పోసి మానసిక స్థయిర్యాన్ని కలుగజేసింది.

అనసూయ మొదటి జీతం తీసుకొచ్చి, శారదాంబ చేతికిచ్చి పాదాభివందనం చేసింది. శారదాంబ ఆనందం అంతా యింతా కాదు.

''అమ్మా అనసూయా. ఈ డబ్బు నాకెందుకమ్మా! తీసికెళ్ళి నీ పేర బాంక్‌లో వేసుకో ''

''ఈ డబ్బంతా నెలనెలా నీ ట్రీట్‌మెంట్ కోసం కూడబెడద్దాం అత్తయ్యా ''

''పిచ్చిదానా, నేను బతికినన్నాళ్ళూ ఎలాగా బతకను. వత్తి ఉన్న దివ్వెలో చమురు పోస్తే ప్రకాశంగా వెలుగుతుంది గానీ, వత్తిలేని దీపంలో పోసిన చమురు బూడిదలో పోసిన పన్నీరే కదా!''

''మీరు ఎలాగైనా బతకాలి. మీరు బతికుంటేనే మాకు ఆదరువు''

''నా కోసం మీ భవిష్యత్‌ను పాడు చేసుకొని ఎప్పుడూ పేదరికంలో బతుకుతారా! నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకూ ఎన్నడూ జరగదు అత్తయ్యా?''

''నాది గతించిన చరిత్ర, మీది నడుస్తున్న చరిత్ర; బిడ్డ పాపలతో, భోగభాగ్యాలతో మీరైనా సుఖపడాలనేదే నా తపన యాతన. అసలు, నేనెప్పుడూ నా గురించి ఆలోచించలేదు — ఆలోచించను కూడా. నేను కోరుకొనేది మీ ఆనందం ఔన్నత్యం''

''అత్తయ్యా?''

''అవునమ్మా నా మాట విని ఈ డబ్బు బ్యాంకులో వేసుకో, రేపు నీ కాన్పుకో పురుళ్ళకో అవసరం రావచ్చు. లేదా మీ భవిష్యత్తుకు ఉపయోగపడవచ్చు'' అంది కోడలితో లాలనగా నచ్చ చెపుతూ.

అనసూయ శారదాంబ కోరిన ప్రకారం బాంక్‌లో వేసింది.

సూర్యం 'ఈ మధ్య ఉదయం ఎనిమిది గంటల కల్లా రెడీయై, రోడ్డు మీద పడుతున్నాడు. అతన్ని ఏ విధంగా కూడా అత్తా కోడళ్ళు నిరోధించలేకపోయారు. మానసికంగా బాగా క్రుంగిపోయారు. శారదాంబ అయితే కొడుకుతో మాట్లాడటమే మానేసింది. అనసూయ ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగా వుంది. ప్రసవించే రోజులు దగ్గర పడుతున్నాయి. యాంత్రికంగా రోజులు నెట్టుకొస్తూ వుంది. రోజూ ఉద్యోగానికి వెళ్ళడం, యింటికి రావడం. అత్తకు అన్ని విధాలా సహాయపడడం చేస్తూ వుంది.

అత్తా కోడళ్ళు మనసుల్ని గట్టి చేసుకొని వేదాంత ధోరణిలో ఆలోచించడం అలవాటు చేసుకున్నారు — సూర్యంతో విసిగిపోయి.

ఆరోజు, రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఉరుములు మెరుపులతో మొదలై, గాలి, వాన, ఉధృతమై — వాతావరణాన్ని భీభత్సం చేశాయి. అనసూయ శారదాంబ, సూర్యం గురించి ఆందోళన పడసాగారు. అతని రాక కోసం ఎదురుచూస్తూ అలానే కూర్చున్నారు. ఏ వేళకైనా యింటికి రావడం సూర్యానికి అలవాటే. .

''అమ్మా అనసూయ అబ్బాయి ఈ వర్షంలో తడుస్తాడేమో, వెధవ వర్షం యిప్పుడు పట్టుకుంది'' అని శారదాంబ ఎన్నిసార్లు కోడలితో అందో లెక్కేలేదు. ఇహ అనసూయ మనసంతా సూర్యం మీద వుంది. ఈ వర్షంలో ఎలా వస్తాడో? అని.

సూర్యం మీదున్న కోపమంతా, అత్తాకోడళ్లకు ఎటు పోయిందో ఏమో, ఇంటికి ఇంకా రాలేదని దిగులు పడి డీలా పడిపోయారు.

రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో తలుపు చప్పుడైతే పరుగెత్తికెళ్ళి అనసూయ తలుపు తీసింది. సూర్యం ముద్దలా తడిసిపోయి వణుకుతున్నాడు.

అత్తా కోడళ్ల మనసులు గిలగిల లాడిపోయాయి.

సూర్యం సైకిల్ లోపల పెట్టి భార్య తెచ్చియ్యిన టవల్ అందుకొని తుడుచుకోసాగాడు. పెట్టెలోని బట్టలు తీసుకొచ్చి యిచ్చి టవల్‌తో బాగా తలతుడిచింది అనసూయ. సూర్యం బట్టలు మార్చుకొని వచ్చి కుర్చీలో నీరసంగా కూచున్నాడు. ''అసలే వాడిది ఒంటి ప్రాణం, వాడికి కాస్త ఈ వేడి వేడి హార్లిక్సు యివ్వమ్మా,'' అంది శారదాంబ కోడల్ని పక్కకు పిలిచి హార్లిక్సు చేతికిచ్చి. అత్తయ్యా మీరు దేవతలు, మీ హృదయం అమృతం'' అని మనసులో గొణుక్కొని, అత్తయ్యకు మనసులో కృతజ్ఞతాభి వందనాలు అర్పించుకొని హార్లిక్సు తీసికెళ్ళి సూర్యానికిచ్చింది అనసూయ. అరే మా అమ్మ యింకా మేలుకొనే వుందా! అసలే ఆమె ఆరోగ్యం అంతంత మాత్రం అని నొచ్చుకున్నాడు సూర్యం.


తల్లి కొడుకుల అనుబంధాలు ఆత్మీయతలు అనసూయని ఉక్కిరిబిక్కిరి చేశాయి.

సూర్యం, అనసూయ అప్పుడు కలిసి భోంచేసి పడుకున్నారు.

అర్ధరాత్రికి ముక్కుతూ మూలుగుతూ బాధపడుతున్నాడు. మూడో రోజు చలిజ్వరంతో మంచం దిగలేదు సూర్యం. నాలుగవరోజుగాని మామూలు మనిషి కాలేదు. అత్తా కోడళ్ళు కంటికి రెప్పలా సూర్యాన్ని కాపాడి సపర్యలు చేశారు. నాలుగవరోజు డాక్టర్ సలహామేరకు సూర్యానికి పథ్యం పెట్టారు.

ఆరోజు సూర్యం, అనసూయ, శారదాంబ అంతా కలిసి భోంచేశారు. చాలా రోజుల తర్వాత, ఆరోజు అందరి ముఖాల్లో సంతోషం చోటు చేసుకుంది.

సాయంత్రం ఆరుగంటలైంది. చిరుచీకట్లు అలుముకుంటున్నాయి. శారదాంబ పూజ గదిలో




నిజమేనా!

''ఏమండి? మన పెళ్లికాక ముందు ఇంకో అమ్మాయిని ప్రేమించారట నిజమేనా!'' అడిగింది కాంతం.

అమ్మాయిని ప్రేమించక అబ్బాయిని ప్రేమిస్తానా! అయినా నువ్వు భార్యవవుతావని కలగన్నానా!'' విరాగ్గా అన్నాడు చిదంబరం.

—ఎల్.పి.చంద్ర (ధర్మవరం)

బ్రహ్మాండం




* శోభ *

# ఆంధ్రభూమి

సచిత్రవారపత్రిక

## రచయిత(్రు)లకు శుభవార్త!

## జానపద కథల పోటీ!!

ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక సంక్రాంతి ప్రత్యేక సంచికను పురస్కరించుకుని జానపద కథల పోటీ ఏర్పాటు చేస్తున్నాము. ఈ పోటీలో పాల్గొనవలసిందిగా రచయిత(్రు)లకు ఇదే మా ఆహ్వానం.

**మొదటి బహుమతి రు.1116**

**రెండో బహుమతి రు.700**

**మూడో బహుమతి రు.500**

**మరో మూడు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.300**

పోటీకినియమ నిబంధనలు

*జానపద కథలకు అర్థం చెప్పాల్సిన పని వుండదు. ప్రముఖ సినిమా దర్శకుడు విఠలాచార్యగారికి 'జానపద బ్రహ్మ' అనే బిరుదు వుంది.

*కథలు ఆంధ్రుల జానపద జీవితానికి సంబంధించినవై వుండాలి.

*కథలు పది అరఠావులకు మించరాదు.

*కాయితానికి ఒక వైపునే రాయాలి.

*రచనల వెనుక మీ పూర్తి పేరు, అడ్రసు తప్పనిసరిగా రాయాలి.

*రచన సొంతమేనని హామీ పత్రం తప్పకుండా జతవెయ్యాలి.

*పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలను ఆంధ్రభూమి సచిత్ర వారమాస పత్రికలలో ప్రచురించే హక్కు మాకు వుంటుంది.

*పోటీ విషయంపై తుదినిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశంలేదు.

*ఒక ప్రముఖ జానపద సినిమాల దర్శకుడు ఈ కథల ఎన్నికలో తోడ్పడతారు.

*పోటీ కథలు ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక, 36, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్ — 3 కు పంపాలి.

***కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ డిసెంబరు 15.**




### స్థాయి

"తెలుగు సినిమాల స్థాయిలో అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమిటి!" అడిగాడు సదానందం.

అప్పుడు చెల్లాయి అక్కలతో వెళ్ళలేక పోయేవాళ్ళం. ఇప్పుడు పెళ్లాంతో కూడా వెళ్ళలేక పోతున్నాం" అన్నాడు చిదానందం.

—హిరణ్యమూర్తి (వాల్తేరు)

దీపారాధన చేస్తూ వుంది. అనసూయ వంట పనిలో నిమగ్నమైవుంది.

"సూర్యం! సూర్యం!" అనే పిలుపువిని గబగబా వెళ్లి అనసూయ తలుపు తీసింది.

"మీరా అన్నయ్యా రండి చాలాకాలం తర్వాత కనిపిస్తున్నారు." సంతోషంగా సూర్యం ప్రెండు ప్రకాశాన్ని లోపలికి ఆహ్వానించింది.

"ఏమ్మా సూర్యం ఉన్నాడా!"

"లేరన్నయ్యా ఇప్పుడే హాస్పటల్ కెళ్లారు."

"ఏమ్మా నాలుగు రోజుల్నుండి ఆఫీసుకు రావడంలేదు సూర్యం. కారణమేమిటో తెల్సుకుందామని వచ్చాను" అన్నాడు ప్రకాశం లోపలికి అడుగు పెడుతూ.

"ఆయనకు నాలుగు రోజుల్నుంచి ఆరోగ్యం బాగాలేదు, ఈరోజే పథ్యం తీసుకొని యిప్పుడే డాక్టర్ దగ్గరకెళ్లారు" అంది అనసూయ ప్రకాశం ముందు మంచి నీళ్ల గ్లాసు పెడుతూ.

"ఎల్లుండి వాళ్లమ్మ ఆపరేషన్ సంగతేంచేశాడు?" అన్నాడు ప్రకాశం.

"అదేమిటన్నయ్యా?"

"అదేనమ్మా వాళ్లమ్మకు ఓపన్‌హార్టు సర్జరీకి కావల్సిన ఇరవై వేల రూపాయల డబ్బులు డాక్టర్ ఫీజులు అంతా కలిపికట్టాడుగా"

"అ... అంత డబ్బెక్కడిదన్నయ్యా?" అడిగింది ఆశ్చర్యపోతూ అమాయకంగా.

"ఇంకెక్కడిది ఉదయం సాయంత్రం ఆఫీసులో ఓవర్ టైం, బయట పార్టు టైం జాబులు చేసి కావల్సిన డబ్బు పోగుచేశాడుగా. వాళ్లమ్మంటే వాడికి పంచప్రాణాలు" అంటూ తృప్తిగా నవ్వాడు ప్రకాశం.

"ఏరా ప్రకాశం ఎప్పుడొచ్చావు?" ఇంట్లోకి వచ్చీరాగానే ప్రకాశాన్ని చూసి చిరుహాసంతో అడిగాడు సూర్యం.

అనసూయ తన చెవుల్ని తనే నమ్మలేక పోయింది. ఇది కలా నిజమా తడబడింది. ఆమె కళ్ళకు సూర్యం కొత్త రూపంలో పవిత్రంగా కనిపించాడు. ఉన్నపళంగా సూర్యం కాళ్ల మీద పడి క్షమాపణ కోరాలి అనసూయ హృదయం ఆరాటపడింది.

ఇహ శారదాంబకు అంతా అయోమయంగా తోచి, నివ్వెరపోయి నిలబడింది. కానీ ఆమె రాల్చిన ఆనంద బాష్పాలు మాత్రం లైటు కాంతికి మెరుస్తున్నాయి. *